News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :185 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 19, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బీసీ రిజర్వేషన్లకు మోదీ, కిషన్ రెడ్డే అడ్డు

## జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తే.. బీజేపీ, బీఆర్ఎస్ రాలె!

బీసీ రిజర్వేషన్లకు కేసీఆర్ చేసిన చట్టమే అడ్డంకి అయ్యింది

2018 చట్టాన్ని సవరించాం.. ఆర్డినెన్స్ తీసుకొచ్చాం

ఐదు నెలలుగా బిల్లు, ఆర్డినెన్స్ పై రాష్ట్రపతి సంతకం చేస్తలె

మోదీ, కిషన్ రెడ్డి అనుకుంటే బీసీలకు 42% రిజర్వేషన్లు

**ఓటు దొంగల భరతం పట్టాలె..**

**రాహుల్ పోరుకు అండగా నిలుద్దాం**

గ్రామాలకు వెళ్లి మీ ఓటును చెక్ చేసుకోండి

సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి



:బీసీ రిజర్వేషన్ల కోసం ఎంత వరకైనా పోరాడుతామన్నారు సీఎం రేవంత్. బీసీ బిల్లుకు ప్రధాని మోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డు పడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని మాజీ సీఎం కేసీఆర్ 2018లో చట్టం తెచ్చారని.. ఆ చట్టాన్ని తొలగించడానికే తాము ఆర్డినెన్స్ తెచ్చామన్నారు రేవంత్. సెక్రటేరియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపన చేసిన సీఎం..అనంతరం రవీంద్ర భారతిలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. ఆరు నెలలుగా బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలు నిర్వహించాలంటే చట్టం అడ్డంగికిగా ఉందని చెప్పారు.. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో ధర్నా చేశామన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నేతలు మొండి వాదన చేస్తున్నారని ఫైర్ అయ్యారు సీఎం. తెలంగాణలో 56.33 శాతం వెనుకబబడిన వర్గాల ప్రజలు ఉన్నారని చెప్పారు సీఎం రేవంత్. బలహీన వర్గాల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. మత ప్రాతిపాదికన రిజర్వేషన్లకు తావు లేదన్నారు రేవంత్. బీసీలు కూడా రాజ్యాధికారంలో భాగం కావాలన్నారు. తాము చేసిన బిల్లులో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే చూపించాలన్నారు సీఎం.సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సర్వాయి పాపన్నకు సరైన గుర్తింపు ఉండాలి..అది ఈ రోజు నెరవేరబోతుంది. పాపన్న విగ్రహం తెలంగాణ సామ్రాజ్యానికి స్ఫూర్తిగా ఉండబోతోంది. . ఆనాడే బహుజన సామ్రాజ్యాన్ని నిర్మించిన యోధుడని చెప్పారు. ఖిలా షాపూర్ కోటను గత ప్రభుత్వం మైనింగ్ లీజుకు ఇచ్చిందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఖిలా షాపూర్ కోట పరిరక్షణకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రపంచంలోనే ఇండియా మొదటి స్థానంలో ఉండాలని సోనియా గాంధీ ప్రధాన మంత్రి పదవిని త్యాగం చేశారని చెప్పారు సీఎం రేవంత్ . భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కావడానికి గాంధీ కుటుంబం కారణమని అన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం అని అన్నారు. తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని

చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు రేవంత్. ఎన్నో అడ్డంకులు వచ్చినా కులగణన చేసి చూపించాం. తాము చేసిన పనిలో తప్పు ఉంటే చేసి చూపించమని చెప్పామన్నారు. ఎన్నో సార్లు మేదావులతో సమావేశమై చర్చించిన తర్వా కులగణన చేశామన్నారు.

---

ఉక్రెయిన్ పై ఆగని రష్యా దాడులు...

## ఖార్కివ్ పై డ్రోన్ దాడి... పలువురు మృతి



- ఖార్కివ్‌లో నివాస భవనంపై రష్యా డ్రోన్ దాడి
- పసికందుతో సహా ఐదుగురి మృతి, 20 మందికి గాయాలు
- మొన్న కూడా క్షిపణి దాడి.. 8 మందికి గాయాలు

రష్యా-ఉక్రెయిన్ యు ద్ధం తీవ్ర విషాదాన్ని మిగు లుస్తోంది. ఒకవైపు శాంతి చర్చలు జరుగుతున్నా, క్షేత్రస్థాయిలో దాడులు ఆగడం లేదు. తాజాగా ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ నగరంపై రష్యా జరిపిన డ్రోన్ దాడిలో ఏడాది వయసున్న పసికందుతో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 2లో..

---

## స్టాలిన్‌ను మళ్లీ సీఎం కానివ్వను



- వచ్చే ఎన్నికల్లో డీఎంకేను గెలవనివ్వనన్న శశికళ
- రాష్ట్ర పరిస్థితి చూసి నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన
- జయలలిత పాలన వేరు... ఇప్పటి పరిస్థితి వేరు అని వ్యాఖ్య

వివరాలు 2లో..

---

సినీ పరిశ్రమకు ప్రభుత్వం అన్ని విధాలా

## అండగా ఉంటుంది

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జాతీయ అవార్డు గ్రహీతల భేటీ.. పరిశ్రమ అభివృద్ధిపై చర్చ
- జాతీయ అవార్డు విజేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
- భారత సినిమా నిర్మాణానికి హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామన్న సీఎం
- సినీ పరిశ్రమకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ
- పరిశ్రమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన సినీ ప్రముఖులు
- అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించిన ముఖ్యమంత్రి
- భేటీలో పాల్గొన్న పలువురు ప్రముఖ దర్శకులు, నిర్మాతలు



భారత చలనచిత్ర నిర్మాణానికి హైదరాబాద్ నగరాన్ని ఒక ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా సినిమా పరిశ్రమకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల ప్రకటించిన 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో అవార్డులకు ఎంపికైన పలువురు తెలుగు సినీ ప్రముఖులు సోమవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అవార్డు విజేతలందరినీ అభినందించి, శాలువాలతో సత్కరించారు. అనంతరం సినీ ప్రముఖులతో కాసేపు ముచ్చటించారు. ఈ భేటీలో సినీ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సవాళ్లను, సమస్యలను వారు ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

---

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు

## సమీకృత భవనాలు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రేపు గచ్చిబౌలి కార్యాలయానికి సీఎం శంకుస్థాపన



ప్రజల సౌకర్యం కోసం సబ్‌రిజి స్ట్రార్ కార్యాలయాలకు సమీకృత భవనాలు నిర్మిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి తెలిపారు. గచ్చిబౌలిలో నిర్మించనున్న భవనానికి సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఈ ఏర్పాట్లపై సోమవారం మంత్రి రిజిస్ట్రేషన్లశాఖ అధికారులతో సమీక్షించారు. 'ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టాం. పర్యవేక్షణ, పనితీరు మెరుగు కోసం పలు కార్యాలయాలను ఒకే చోటికి చేర్చుతున్నాం. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకొస్తాం. రిజిస్ట్రేషన్లకు రాష్ట్రంలో ప్రారంభించిన స్లాట్ బుకింగ్‌లు మూడు లక్షలు దాటాయి' అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

వివరాలు 2లో..

---

## సినీ కార్మికుల సమ్మె.. రంగంలోకి చిరంజీవి

- ప్రతి యూనిట్‌తో విడివిడిగా మాట్లాడిన చిరంజీవి
- వేతనాలు పెంచాలని కోరుతూ 15 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులు
- చిరంజీవి తమను పిలిచి మాట్లాడారన్న ఫెడరేషన్ అధ్యక్షుడు

సినీ కార్మికుల సమ్మె వ్యవహారంలో మెగాస్టార్ చిరంజీవి జోక్యం చేసుకున్నారు. ఆయన ఫెడరేషన్ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రతి యూనియన్‌తో విడివిడిగా మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేపు సాయంత్రం

వివరాలు 2లో..



---

## ఉక్రెయిన్‌పై త్రైపాక్షిక భేటీ

- పుతిన్‌తోనూ మాట్లాడతా
- రష్యాతో యుద్ధం ముగియబోతోంది: ట్రంప్
- ఐరోపాకు భద్రతా హామీలు కోరిన నేతలు
- కాల్పుల విరమణకు పట్టు
- శ్వేతసౌధంలో జెలెన్‌స్కీ, మెక్రాన్, స్టార్మర్ తదితరులతో చర్చలు



వాషింగ్టన్: ఉక్రెయిన్‌కు తాము పూర్తి రక్షణ కల్పిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భరోసా ఇచ్చారు. సమస్య పరిష్కారానికి త్రైపాక్షిక భేటీ జరపనున్నట్లు వెల్లడించారు. దానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా సమ్మతి తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియబోతోందని, అయితే అది ఎప్పుడన్నది స్పష్టంగా చెప్పలేనని ట్రంప్ వ్యాఖ్యానించారు. మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు సోమవారం శ్వేతసౌధం ఒవెల్ కార్యాలయంలో ఆయన

వివరాలు 2లో..

---

## వాయుగుండం హెచ్చరిక... అధికారులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

- భారీ వర్షాల నేపథ్యంలో సీఎస్ విజయానంద్‌తో సీఎం చంద్రబాబు సమీక్ష
- అల్పపీడనం వాయుగుండంగా మారనుందన్న వాతావరణ శాఖ హెచ్చరిక
- ఉత్తరాంధ్రలో తాజా పరిస్థితిపై ముఖ్యమంత్రికి సీఎస్ వివరణ
- అన్ని జిల్లాల కలెక్టర్లను వెంటనే అప్రమత్తం చేయాలని ఆదేశం
- అవసరమైతే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని సూచన
- జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని స్పష్టం



వివరాలు 2లో..

---

## తాడిపత్రిలో హైటెన్షన్.. రోడ్డుపైనే కుర్చీ వేసుకుని కేతిరెడ్డి నిరీక్షణ

- తాడిపత్రిలో మళ్లీ భగ్గుమన్న రాజకీయ వైరం
- తాడిపత్రిలోకి వెళ్లేందుకు యత్నించిన కేతిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు
- ఆరు గంటలుగా నడిరోడ్డుపై కుర్చీ వేసుకుని నిరసన
- శాంతిభద్రతల సమస్యల దృష్ట్యా అనుమతి నిరాకరణ
- కోర్టు ఆర్డర్ ఉన్నా ప్రజలు అడ్డుకుంటారన్న జేసీ ప్రభాకర్ రెడ్డి



వివరాలు 2లో..

# నష్టాల కుండపోత

వెంకటాపురం, నిజామాబాద్ వ్యవసాయం: ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలు, ములుగు, యాదాద్రి భువనగిరి జిల్లాలు అత్యంత భారీ వర్షాలకు వణికిపోయాయి. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు రాష్ట్రంలో అత్యధికంగా సిద్దిపేట జిల్లా వర్గల్‌లో 23 సెంటీ మీటర్లు, మెదక్ జిల్లా అల్లాదుర్గంలో 22 సెం.మీ. వాన కురిసింది. అంతటా చెరువులన్నీ అలుగు పోస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొ ర్లుతున్నాయి. శ్రీశైలం, యాదగిరిగుట్ట మార్గాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి. వందల ఎకరాల్లో పంట పొలాలు నీటము నిగాయి. ములుగు జిల్లాలో వరుస వానలతో వాగులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. మంగపేటలో 17.5, ఏటూరునాగారం 14.6, వెంకటాపురంలో 10.3 సెం.మీ. వర్షం కురిసింది. మంగపేట మండలం కమలాపురం ఎర్రవాగు ఉప్పొంగడంతో సమీప ఇళ్లను ప్రవాహం జల దిగ్బంధం చేసింది. మంత్రి సీతక్క ఏటూరునాగారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. రామన్నగూడెం వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు. జిల్లాలోని కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెంలోని సమ్మక్క బ్యారేజీ 59 గేట్లను ఎత్తి 4,98,280 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జయశంకర్

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమ తీరం నిండుగా ప్రవహిస్తోంది. యాదాద్రి భువ నగిరి జిల్లాలో అడ్డగూడూరు మండలంలో అత్యధికంగా 16.4, గుండాల మండలం లో 14.8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా దాదాపు 5 వేల ఎకరాల్లో వరి, 3 వేల ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమి కంగా గుర్తించారు. యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండలంలోని ధర్మారం చెరువు నిండటంతో నీటమునిగిన పత్తి చేను కామారెడ్డి జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులైన నిజాంసాగర్, కౌలాస్‌నాలా గేట్లను ఎత్తడంతో బిచ్కుంద మండలంలోని గుండేకల్లూర్ గ్రామానికి చెందిన ముగ్గురు గొర్రెల కాపరులు జీవాలతో సహా, ఒక రైతు ఆదివారం మంజీర నదిలో చిక్కుకున్నాయి. సోమవారం ఉదయం వారు ఉన్న ప్రాంతానికి నీరు రావడంతో రెస్క్యూ బృందాలు వారితోపాటు 656 గొర్రెలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

**మూడు జిల్లాలకు అతి భారీగా..**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారనుందని వాతావరణ శాఖ తెలిపింది.



ఇది దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల సమీపంలో మంగళవారం వాయుగుండంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని సూచించింది. ఈ ప్రభావంతో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు తెలిపింది.

మంజీరా నదిలో చిక్కుకున్న గొర్రెకాపారులు, జీవాలను ఒడ్డుకు చేర్చుతున్న యువకులు

**శ్రీశైలం దారిలో దొర్లిపడిన రాళ్లు**

శ్రీశైలం ప్రాజెక్టు(అమ్రాబాద్), న్యూస్‌టుడే: భారీ వర్షాలకు శ్రీశైలం ప్రాజెక్టు వ్యూపాయింట్ నుంచి పాతాళగంగ వెళ్లే దారిలో గుట్టపైనుంచి సోమవారం ఉదయం బండరాళ్లు దొర్లిపడ్డాయి. అధికారులు రాత్రి వరకు రాళ్లను తొలగించకపోవడంతో శ్రీశైలం ప్రధాన రహదారిపై రాకపోకలకు వాహనదారులు అవస్థలు పడ్డారు.

**ములుగు జిల్లా ఏటూరునాగరంలో జీడివాగు ఉధృతికి నీటమునిగిన పంట పొలాలు**

## వరదల్లో జగిత్యాల మహిళలు గల్లంతు

### మహారాష్ట్ర నుంచి వస్తుండగా ఘటన

జగిత్యాల జిల్లా టీఆర్‌నగర్‌కు చెందిన ముగ్గురు మహిళలు మహారాష్ట్ర వరదల్లో గల్లంతయ్యారు. జగిత్యాల నుంచి సమీనా(50), హసీనా(29), షేక్ ఆఫ్రిన్(28), సోహెల్(22) ఆదివారం బస్సులో మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా ఉద్గిర్ వెళ్లారు. అక్కడ ఓ కార్యక్రమంలో పాల్గొని రాత్రి ఆటోలో నాందేడ్ జిల్లా ముద్కేడ్ తాలూకా దెగ్లూర్‌కు ప్రయాణమయ్యారు. ఇతర మార్గం ద్వారా ప్రధాన రహదారికి చేరుకుంటుండగా.. మధ్యలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో డ్రైవర్ ఆటో నిలిపివేశాడు. అప్పటికే అర్ధరాత్రి కాగా.. అదే సమయంలో మహారాష్ట్రకు చెందిన ఓ కారు అటువైపుగా రావడంతో తాము అందులో వస్తామని నలుగురూ ఎక్కారు. కొంతదూరం వెళ్లగానే ప్రవాహం అధికంగా ఉండటంతో వాహనం వెనక్కి తీసేందుకు డ్రైవర్ యత్నించాడు. ఈలోపే కారు అదుపు తప్పడంతో వాగులో పడిపోయింది. డ్రైవర్, సోహెబ్ కారు డోరు తీసుకొని ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. మహిళలు బయటకు రాలేక గల్లంతయ్యారు. వారి కోసం అక్కడి అధికారులు గాలిస్తున్నారు.

# ఉక్రెయిన్‌పై త్రైపాక్షిక భేటీ

- మొదటి పేజి తరువాయి

కీలక భేటీలు నిర్వహించారు. తొలుత ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చర్చించుకున్నారు. ఆ తర్వాత ఐరోపా నేతలతో సమావేశమయ్యారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడెరిక్ మెర్జ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్, నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్‌లెయన్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌తో పాటు ఐరోపాకూ అమెరికా నుంచి భద్రతపరంగా హామీ కావాలని ఆయా దేశాల నేతలు కోరారు. కాల్పుల విరమణకు వారు గట్టిగా ప్రతిపాదించారు. అది ఎంతవరకు ఫలిస్తుందో అనుమానమేనని, సత్ఫలితాన్ని ఇస్తుందంటే మాత్రం ఒత్తిడి తెస్తానని ట్రంప్ బదులిచ్చారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ ఫోన్లో మాట్లాడతానని ప్రకటించారు. "ఐరోపా దేశాలు మొదటి రక్షణకంచెగా ఉన్నాయి. వారికీ మేం భద్రత కల్పిస్తాం. ఉక్రెయిన్‌కు ఎంతో మంచి రక్షణ, భద్రత కల్పిస్తాం.

శాంతి ఒప్పందంలో భాగంగా నాటో కూటమి తరహాలో భద్రతపరమైన హామీలు ఇవ్వాలనేది ఇంకా చర్చించలేదు" అని ట్రంప్ చెప్పారు. ట్రంప్ సతీమణి మెలనియాకు జెలెన్‌స్కీ సతీమణి వొలెనా జెలెన్‌స్కా రాసిన లేఖను వొలొదిమిర్ అందజేశారు. జెలెన్‌స్కీతో చర్చలకు ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 12 సంవత్సరాల క్రితం రష్యా ఆక్రమించిన క్రిమియాను ఉక్రెయిన్ మరిచిపోవాలన్నారు. నాటోలో ప్రవేశించాలన్న ఆకాంక్షనూ వదులుకోవాలని అన్నారు. ఈ మేరకు తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో పోస్టు పెట్టారు. "జెలెన్‌స్కీ తక్షణమే యుద్ధం విరమించొచ్చు.. కావాలనుకొంటే కొనసాగించవచ్చు. కానీ, ఒబామా ఇచ్చేసిన క్రిమియాను మాత్రం తిరిగి పొందలేరు. నాటో సభ్యత్వమూ పొందలేరు. కొన్ని విషయాలను మార్చలేం" అని పేర్కొన్నారు. తనకు మద్దతుగా వచ్చిన ఐరోపా నేతలకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు చెబుతూ.. "ఉక్రెయిన్‌ను రక్షించుకుంటానన్న నమ్మకం నాకు ఉంది. అదే సమయంలో మా భద్రతకు హామీ కూడా పొందుతాననే భావిస్తున్నాను. రష్యా ప్రారంభించిన యుద్ధాన్ని అదే ఆపేయాలి" అని వ్యాఖ్యానించారు. "ఉక్రెయిన్ శాంతికి హామీ ఇవ్వాలని చాలా ఐరోపా దేశాలు కోరుకుంటున్నాయి. దీనికి రష్యా అంగీకరిస్తుంది. కానీ, అదే రక్షణ హామీ మా దేశానికి కూడా అవసరమే" అని రష్యా ప్రతినిధి మిఖాయిల్ ఉల్యానోవ్ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.

# సినీ పరిశ్రమకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

- మొదటి పేజి తరువాయి

దృష్టికి తీసుకువెళ్లారు. వారి సమస్యలను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో 'భగవంత్ కేసరి' చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, 'హనుమాన్' దర్శకుడు ప్రశాంత్ వర్మ, 'బేబి' దర్శకుడు సాయి రాజేశ్, గాయకుడు రోహిత్ ఉన్నారు. వీరితో పాటు 'హనుమాన్' చిత్రానికి విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో పనిచేసిన వెంకట్, శ్రీనివాస్ బృందంతో పాటు ఫైట్ మాస్టర్లు నందు, పృథ్వీలను కూడా ముఖ్యమంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 'హనుమాన్' నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, 'బేబి' నిర్మాత ఎస్‌కేఎన్, 'భగవంత్ కేసరి' నిర్మాత సాహు గారపాటి తదితరులు పాల్గొన్నారు.

# వాయుగుండం హెచ్చరిక... అధికారులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కురుస్తున్న కుండపోత వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. విజయానంద్‌తో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లో నెలకొన్న తాజా పరిస్థితులను సీఎస్ ముఖ్యమంత్రికి వివరించారు. పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లను తక్షణమే అప్రమత్తం చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎదురయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. "ప్రజలకు సమాచారం అందించేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో వెంటనే ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి. అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి అన్నారు. వర్షాల తీవ్రత పెరిగితే విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని కూడా ఆయన సూచించారు. ముందస్తు సన్నద్ధత, అప్రమత్తతే మనల్ని కాపాడతాయని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఉక్రెయిన్ పై ఆగని రష్యా దాడులు... ఖార్కివ్ పై డ్రోన్ దాడి... పలువురు మృతి

- మొదటి పేజి తరువాయి

ఈ ఘటనతో ఉక్రెయిన్ మరోసారి ఉలిక్కిపడింది. వివరాల్లోకి వెళితే, ఈరోజు ఖార్కివ్‌లోని ఓ ఐదంతస్తుల నివాస భవనంపై రష్యా డ్రోన్‌తో దాడి చేసింది. ఈ ఘటనలో ఐదుగురు పౌరులు మరణించగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. క్షతగాత్రుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి, శిథిలాల కింద చిక్కుకున్న ఓ యువకుడిని, యువతిని సురక్షితంగా బయటకు తీశాయి. ఈ దాడికి కొన్ని గంటల ముందు, అంటే నిన్న సాయంత్రం కూడా ఖార్కివ్‌పై రష్యా క్షిపణి దాడికి పాల్పడింది. ఆ ఘటనలో 13 ఏళ్ల బాలుడితో సహా ఎనిమిది మంది గాయపడ్డారని అధికారులు పేర్కొన్నారు.

మరోవైపు, గత శుక్రవారం రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడిలో ఒకరు మరణించగా, 10 మంది గాయపడినట్లు రష్యా ప్రాంతీయ గవర్నర్ అలెగ్జాండర్ ఖిన్‌ష్టెయిన్ తెలిపారు. నగరంలోని రైల్వే జిల్లాలో ఉన్న ఓ భవనంపై డ్రోన్ దాడి జరగడంతో పై నాలుగు అంతస్తుల్లో మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇలా ఇరు దేశాలు దాడులతో రెచ్చిపోతున్న తరుణంలోనే, ఆగస్టు 15న అమెరికాలోని అలస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య కీలక సమావేశం జరిగింది. సుమారు మూడు గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో ప్రధానంగా ఉక్రెయిన్ యుద్ధంపైనే దృష్టి సారించారు. ఈ భేటీ అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. కాల్పుల విరమణ కాకుండా, ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష శాంతి ఒప్పందం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. దౌత్యపరమైన చర్చలతో లక్షలాది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్టాలిన్‌ను మళ్లీ సీఎం కానివ్వను

వచ్చే ఏడాది తమిళనా డు అసెం బ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర రాజకీయాలు అప్పుడే వేడెక్కాయి. ఏఐఏడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను ఉద్దేశించి ఆమె తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీని గెలవనివ్వబోనని, స్టాలిన్‌కు మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వనని ఆమె శపథం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనపై శశికళ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'అమ్మ' జయలలిత హయాంలో తమిళనాడు ఎంతో అభివృద్ధి సాధించిందని, కానీ నేటి పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని ఆవేదన చెందారు. "ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే నాకు రాత్రిళ్లు నిద్ర కూడా సరిగా పట్టడం లేదు. మేం ప్రజలకు మంచి పాలన అందించాం. అందుకే ఇప్పటి పరిస్థితులు చూస్తే ఆ బాధ ఎలా ఉంటుందో మాకే తెలుసు. స్టాలిన్, మిమ్మల్ని మరోసారి అధికారంలోకి రానివ్వను" అని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయాన్ని కూడా శశికళ తప్పుపట్టారు. పారిశుద్ధ్య కార్మికుల వ్యవస్థను ప్రైవేటీకరించడం సరైన చర్య కాదని ఆమె విమర్శించారు. జయలలిత జీవించి ఉంటే అలాంటి నిర్ణయానికి ఎప్పటికీ అంగీకరించేవారు కాదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అన్నీ ఆలోచించి ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## సినీ కార్మికుల సమ్మె.. రంగంలోకి చిరంజీవి

- మొదటి పేజి తరువాయి

సినీ కార్మికుల ఫెడరేషన్‌తో ఫిలిమ్ ఛాంబర్ సమావేశం కానుంది.

**చిరంజీవి మమ్మల్ని పిలిచి మాట్లాడారు**

చిరంజీవితో సమావేశం అనంతరం ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ మీడియాతో మాట్లాడుతూ, కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ తాము 15 రోజులుగా సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఈరోజు చిరంజీవి తమను పిలిచి మాట్లాడారని వెల్లడించారు. 24 విభాగాల నుంచి 72 మందితో ఆయన చర్చించారని తెలిపారు.

నిర్మాతలు తాము చెప్పేది వినకుండా తమ మీదే నిందలు వేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకు వెళ్లామని ఆయన తెలిపారు. సాధ్యం కాని, అమలు చేయలేని నిబంధనలు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులతో పాటు నిర్మాతలు కూడా బాగుండాలని, కానీ నిర్మాతలు పెట్టిన రెండు షరతులకు తాము ఒప్పుకుంటే నష్టపోతామని అనిల్ అన్నారు. ఈ విషయాన్ని చిరంజీవి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు.'మీకు ఏ సమస్య ఉన్నా నా దగ్గరకు రండి' అని చిరంజీవి తమకు భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. మంగళవారం జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, ఛాంబర్ నుంచి కూడా తమకు పిలుపు వచ్చిందని అన్నారు. చర్చలకు పిలిచారు కాబట్టి తాము ప్రస్తుతానికి నిరసన కార్యక్రమం ఆపేశామని తెలిపారు. తాము అడిగినట్లు వేతనాలు వస్తాయని భావిస్తున్నామని అన్నారు.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు సమీకృత భవనాలు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న సమీకృత భవనాలు ఇవే..

గచ్చిబౌలి (తాలిమ్ ఆవరణ): రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ (ఆర్వో) కార్యాలయం, గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్

కోహెడ: అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్‌పేట, హయత్‌నగర్, వనస్థలిపురం

మంకాల్ (మహేశ్వరం): మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, శంషాబాద్

కండ్లకోయ: శామీర్‌పేట, కీసర, కుత్బుల్లాపూర్, మేడ్చల్ ఆర్వో

బోడుప్పల్: ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజిగిరి

బంజారాహిల్స్: ఎస్సార్‌నగర్, గోల్కొండ, బంజారాహిల్స్

మలక్‌పేట: ఆజంపుర, చార్మినార్, దూద్‌బౌలి

మరో నాలుగు సమీకృత భవనాలకు భూ సేకరణ జరుగుతోంది.

### తాడిపత్రిలో హైటెన్షన్.. రోడ్డుపైనే

## కుర్చీ వేసుకుని కేతిరెడ్డి నిరీక్షణ

:అనంతపురం జిల్లా తాడి పత్రిలో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య సవాళ్లతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తాడిపత్రిలోకి ప్రవేశించాలన్న పట్టుదలతో ఉన్న కేతిరెడ్డిని పోలీసులు అడ్డుకోవడంతో, ఆయన ఏకంగా ఆరు గంటలుగా నడిరోడ్డుపైనే కుర్చీ వేసుకుని నిరీక్షిస్తుండటం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.సోమవారం ఉదయం, పోలీసుల సూచనలను పక్కనపెట్టి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎర్రగుంటపల్లి ఫ్లైఓవర్ వద్ద శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదే సమయంలో, హైకోర్టు అనుమతితో తాడిపత్రికి వస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు నాగిరెడ్డిపల్లె వద్ద నిలిపివేశారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని పేర్కొంటూ ఆయనకు

అనుమతి నిరాకరించారు. దీంతోపాటు టీడీపీ కార్యకర్తలు కూడా ఆయనను అడ్డుకునే ప్రయత్నం చేశారు.పోలీసుల చర్యతో ఆగ్రహానికి గురైన పెద్దారెడ్డి, అక్కడే రోడ్డుపై కుర్చీ వేసుకుని బైఠాయించారు. తాడిపత్రిలోకి తనను అనుమతించే వరకు కదిలేది లేదని తేల్చిచెప్పారు. ఆరు గంటలకు పైగా అక్కడే ఉండిపోయిన ఆయన, భోజనం కూడా అక్కడే చేశారు. ఆయనకు మద్దతుగా వచ్చిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పోలీసులతో వాగ్వాదానికి దిగారు.ఈ పరిణామాలపై జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. కేతిరెడ్డికి కోర్టు ఆర్డర్ ఉన్నా, ఆయన బాధితులు మాత్రం ఊరిలోకి రానివ్వరని అన్నారు. గతంలో పొట్టి రవి విషయంలోనూ కోర్టు ఆదేశాలున్నా పెద్దారెడ్డే పోలీసులను అడ్డం పెట్టుకుని అడ్డుకున్నారని జేసీ ఆరోపించారు. తాము కోర్టును గౌరవిస్తామని, కానీ ప్రజలు మాత్రం పెద్దారెడ్డిని అడ్డుకోవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ముందుజాగ్రత్త చర్యగా తాడిపత్రి సరిహద్దుల్లో 750 మందికి పైగా పోలీసులను మోహరించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి రోడ్డుపైనే నిరీక్షిస్తుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# యూరియా కోసం బరులు తీరిన జనం





**అగస్టు 18 (సీ కే న్యూస్) చేగుంట:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు యూరియా యూరియా సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేగుంట మండలంలో యూరియా కొరత వివరల ప్రకారం, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి యూరియా కొరత, కేంద్రంప్రభుత్వం యూరియ కొరత లేదంటూనే, వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రనికి కేంద్ర ప్రభుత్వం మొండిచేయి,

బిజెపి పార్టీ ఏ రాష్ట్రంలో ప్రభుత్వాలు ఉన్న ప్రాంతాలలో యూరియా కొరత లేకుండా, చూస్తూ, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలో లేదు కాబట్టే తెలంగాణ రాష్ట్రానికి యూరియా సరఫరా అందజేయడం లేదు, ఇది కేంద్ర ప్రభుత్వానికి మంచిది కాదు, రైతులు మాట్లాడుతూ మా రైతులపై వివక్ష చూపిన లేదా నిర్లక్ష్యం వహించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తామని అన్నారు, రైతులకు ఉపయోగించవలసిన, టైం లోనే యూరియా కొరత ఉండడం సరికాదు, మాపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై ఇలానే వ్యవహరిస్తే వచ్చే ఎలక్షన్లలో రెండు పార్టీలకు బుద్ధి చెప్తామని వారు మండిపడుతున్నారు ఇప్పటికైనా రైతులకు సకాలంలో అందవలసిన యూరియా అందేలా చూడాలి రైతాంగానికి పార్టీలతో సంబంధం లేకుండా రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వారు, తెలిపారు ఇప్పటికైనా రైతులకు యూరియా అందుబాటులోనికి తీసుకురావాలని వారు కోరుతు రైతులపై దయ చూపుతు సకాలంలో యూరియా అందించాలని వారి విజ్ఞప్తి చేశారు,

ఈ కార్యక్రమంలో చేగుంట రైతు సంఘాలు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ మండలాన్ని 100% అక్షరాస్యత మండలం గా తయారు చేయాలి.

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్.





**సి కె న్యూస్ ఆగస్టు 18 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ఉపాధ్యాయ వాలంటీర్లకు, గ్రామైక్య సంఘాల బాధ్యులకు ఒకరోజు శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దన్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం వయోజనులందరినీ అక్షరాస్యులుగా చేయాలని ఉద్దేశంతో ఉల్లాస్ అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ప్రోగ్రాం ఫర్ ఆల్ ఇన్ సొసైటీ , కార్యక్రమాన్ని ప్రారంభించింది .మండలంలోని వయోజనులంతా వార్తాపత్రికలు ,పుస్తకాలు చదవగలిగే స్థాయికి ఎదిగేలా క్షేత్రస్థాయిలో పనిచేసే ధర్మసాగర్ మండలం 100% అక్షరాస్యత మండలం గా ప్రకటించబడేలా కృషి చేయాలని అన్నారు . కార్యక్రమ సమన్వయకర్తలుగా ఏపీఎం దేవానంద్, కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ సమన్వయకర్తలుగా వ్యవహరించగా, విషయానిపుణులు శ్యాంసుందర్ ,సురేష్ లు శిక్షణ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ మండలంలోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# పురంలో వందేభారత్ స్టాపింగ్ కు గ్రీన్ సిగ్నల్



**హిందూపురం, ఆగస్టు 18, సీ కే న్యూస్** కాచీగూడ నుంచి యశ్వంత్ పూర్ వెళ్ళే వందే భారత్ రైలు హిందూపురం లో ఆపేలా రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. ఈమేరకు సోమవారం రాత్రి రైల్వే జాయింట్ డైరెక్టర్ వివేక్ కుమార్ సిన్హా ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీలు బికె పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ లు కేంద్ర ప్రభుత్వానికి ఇటీవల వినతి పత్రాలు అందజేశారు. వాణిజ్య ప్రాంతం తోపాటు జంక్షన్ గా ఉన్న హిందూపురం లో ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు విజ్ఞప్తి చేశారు. త్వరలో రైలు స్టేషన్ లో ఆగనుండడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.





**సి కె న్యూస్ ఆగస్టు 18:**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఆదివారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు, వంతెన లపై నుంచి నీరు ప్రవహిస్తుంనాయి ముందస్తుగా కల్హేర్ నుంచి పిట్లం, వాసర్ నుంచి కంగ్టి రోడ్డు, రాసోల్ నుంచి కాంగ్టి రోడ్డు, జంగి (కే), జంగి (బి) నుంచి కంగ్టి రోడ్డు, వంగదళ్ నుంచి గైరాన్ తండా, కల్హేర్ నుంచి మీరా?న్పేట్, తడ్కల్ నుంచి డి.బాన్సువాడ, హనుమంతరావు పేట నుండి మధ్వార్ రోడ్లు తాత్కాలికంగా మూసివేసారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది...





- భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం..
- లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం..
- బెండలంపాడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహ ప్రవేశం..
- పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం.
- ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చంద్రుగొండ ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునః ప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరు తో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.

ఈ శ్రావణ మాసం, 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది.

గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయల తో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. సోమవారం అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు.

జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు.

20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ . ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.

ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల ( ఎస్ ఎస్ జి ఎస్) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు.

రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్లు వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ , మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్ల కు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ మరియు శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో శ్రీ కంఠమహేశ్వర స్వామికి ఘనంగా బోనాలు.



గౌడ సంఘం ఆధ్వర్యంలో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తులు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొని శ్రీ కంఠమహేశ్వర స్వామికి ఘనంగా బోనాలు సమర్పించి భగవంతుని ఆశీస్సులు పొందినారు, మీడియాతో గౌడ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆరాధన దైవం కులదైవం శ్రీ కంటే మహేశ్వర స్వామి కాటమయ్య కి బోనాలు ప్రతి సంవత్సరం సమర్పిస్తామని భగవంతుని ఆశీస్సులు పొందుతామని మాట్లాడినారు.

# సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,ఆగస్టు -18:**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొని, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం, స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడన్నారు. సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం, తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత, వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. వివక్షకు గురియైన వర్గాలను ఐకమత్యం చేసి ముందుకు సాగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉచిత విద్యాబోధన, వసతితో పాటు, స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామన్నారు.

కుల వివక్ష లేకుండా, సమానావకాశాలు గల సమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, జి శంకర్ రావు, ఎన్. స్వరూప, ఎం. లింగయ్య, ఎన్. సురేష్, ఎ. కృష్ణ, డి. ఉపేందర్, జి. వెంకన్న, జి.ఎస్. వాసు, వెంకటప్పయ్య, జి. గోపగాని శంకర్ రావు, ఎం. మహేష్, తాటి వెంకటేశ్వర రావు, యడవల్లి సైదులు గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, అంబాల వెంకట నారాయణ గౌడ్, మేకల శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, పొడకంటి రాంబాబు, షేక్ షకీన, బలగం శ్రీనివాసరావు, మొక్క శేఖర్ గౌడ్, పెరుగు వెంకన్న, కొండెం కరుణాకర్ గౌడ్, , బీసీ కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐఎంసీ టాపర్ ను సన్మానించిన సామాజిక సేవా కార్యకర్త



**పలమనేరు, ఆగస్టు 18, సి కె న్యూస్.** పలమనేరు కు చెందిన, శేగు పవన్ కుమార్, అమృత కుమార్తె, దర్శిని ప్రియా...రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో సౌత్ ఇండియా లో టాప్ ముగ్గురు విద్యార్థుల్లో ఒకరుగా నిలిచారు.

ఈ అమ్మాయి పలమనేరులోని ఈమాస్విస్ రెఫరల్ హై స్కూల్ యందు ఏడవ తరగతి చదువుతున్నది. పై సందర్భాన్ని పురస్కరించుకొని పలమనేరు సామాజిక సేవా కార్యకర్త మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ మధుమోహన్రావు అమ్మాయి ప్రతిభను గుర్తించి, శాలువా కప్పి, మెమెంటో ఇచ్చి సత్కరించారు.భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అమ్మాయి గెలుచుకోవాలని, పై చదువులు బాగా చదవాలని, ఈ సందర్భంగా అమ్మాయిని ఆశీర్వదిస్తూ..ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అమ్మాయి తల్లిదండ్రులు మరియు మధుమోహన్ రావు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -18:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయాలని, అందరూ సమయపాలన పాటించాలని, దీనిని డిఆర్ఓ, కలెక్టరేట్ ఏఓ స్థాయిలో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు.

జనవరి ఒకటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ కార్పోరేషన్ వద్ద 37, జిల్లా విద్యా శాఖ అధికారి వద్ద 28, సర్వే ల్యాండ్ రికార్డ్స్ 26, ఎన్.పి.డి.సి.ఎల్ 22, జి.జి.హెచ్. 17, వైద్య ఆరోగ్య శాఖ 8, పంచాయతీ రాజ్ శాఖ వద్ద 7 జిల్లా ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

మన కార్యాలయాలకు ప్రజా ప్రతినిధులు పంపే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో పని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలు అందించాలని అన్నారు.

ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మ తన భర్త నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి తన పేరు మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి తన కుమార్తెలు అడ్డుపడుతూ, వృద్ధాప్యంలో ఉన్న తనను ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఖమ్మం నగరానికి చెందిన జోగుపర్తి వెంకమ్మ తన ఇద్దరు కుమారులపై గతంలో ఫిర్యాదు చేశానని, కలెక్టర్, ఫిబ్రవరి 2025 లో జారీ చేసిన ఆర్డర్ ను తన కుమారులు పాటించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కలెక్టర్ జారీ చేసిన అవార్డు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ (ఎన్.యూ.జే.డి.ఎస్.) ఖమ్మం డివిజన్ సెక్రటరీ ఎం. రామ్ ప్రసాద్ రావు, భారత తపాలా శాఖలో దామాషా ప్రకారం పని చేసే గ్రామీణ తపాల సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏ.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సర్వేష్ తనకు దివ్యాంగ ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన వేముల చంద్రకళ తాను ఆన్ లైన్ లో కొత్త కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నా నని, సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మార్వే మార్వాడి గో బ్యాక్ ఉద్యమం ఉధృతం చేస్తాం అలిగే జీవన్



**సికె న్యూస్ ప్రతినిధి నారాయణఖేడ్ రూరల్ .:**మార్వాడి గో బ్యాక్ ఉద్యమం ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ నేత అలిగే జీవన్ అన్నారు.. సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ప్రాంతంలో మార్వాడీలు, గుజరాతీలు, పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారని, అందులో స్థానికులకు ఒక్క ఉద్యోగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించలేని వ్యాపారం నారాయణఖేల్లో ఎందుకని ఆయన ప్రశ్నించారు.. వెంటనే మార్వాడీలు గుజరాతీలు నారాయణఖేడ్ నుంచి వెళ్లిపోవాలని హెచ్చరించారు.

## సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలి...



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -18:**ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల పై విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనాలపై, వీలున్న ప్రదేశాల్లో సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ బిల్లుల వివరాలు, రూఫ్ టాప్ ఏరియా, బిల్డింగ్ ఏజ్, యూ.ఎస్.సి. నెంబర్, క్యాటగిరి (ఎల్.టి/హెచ్.టి) వంటి వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఖమ్మం జిల్లాలో 4 వేల 700 కు పైగా ప్రభుత్వ కనెక్షన్ లు ఉన్నాయని, 30 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రతి అధికారి తమ కార్యాలయ భవనం, రూఫ్ టాప్, జి.పి.ఎస్. కో ఆర్డినేట్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్ వంటి అంశాల ఫోటోలు సమర్పించాలని అన్నారు. విద్యా శాఖ పరిధిలోని విద్యా సంస్థలు, సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, పర్యాటక శాఖ రిసార్ట్స్, అటవీ శాఖ కార్యాలయాలు, దేవాదాయ శాఖ పరిధిలో, పంచాయతీ రాజ్, కార్పోరేషన్ మొదలైన వివిధ శాఖల అధికారులు సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు వివరాలు అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను వెంటనే విడుదల చేయాలని పార్లమెంట్ హౌస్ బైట నిరసన తెలిపిన ఎంపీ పోరిక బలరాం నాయక్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పార్లమెంట్ హౌస్ బైట నిరసన తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎంపీలు పోరిక బలరాం నాయక్, మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,గడ్డం వంశీ కృష్ణ..

అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతులకు యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది అని అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే కేంద్ర మంత్రి వర్యులు జేపీ నడ్డాని కలిసి విన్నవించినా,బలరాం నాయక్ పలుమార్లు లేఖలు రాసినా స్పందించినప్పటికీ యూరియా కొరతను తీర్చలేదు.

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రేపు పార్లమెంట్లో వాయిదా తీర్మానం ఇవ్వడంతో పాటు, మకర్ ద్వార్ వద్ద నిరసన తెలపనున్నాము అని తెలిపారు. రైతుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పోరాడుతుంది. రైతులకు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు...

## వరల్డ్ ట్రైబల్ డే సందర్భంగా ఫోటోగ్రఫీ పోటీల్లో పెనుబల్లి వాసికి బంగారు పతకం






**సికే న్యూస్ ప్రతినిధి పెనుబల్లి, ఆగస్టు 19:**

ఫోటోగ్రఫీ అనేది కేవలం కెమెరా నొక్కే కళ మాత్రమే కాదు, క్షణాలను శాశ్వతం చేసే అద్భుతమైన సృజనాత్మకత. ఈ కళలో ప్రత్యేక ముద్ర వేసిన ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన ఆర్ట్ ఫోటోగ్రాఫర్ కొప్పుల గోపాలరావుకు ప్రతిష్టాత్మక సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్ అవార్డు %-% 2025తో పాటు బంగారు పతకం లభించడం ఆ కళారంగానికి గర్వకారణమైంది.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని బాలోత్సావ్ భవన్లో జరిగిన ఫోటో ఎగ్జిబిషన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతిక కమిషన్ ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ఐ ఐ పి సి), ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పి ఏ ఐ) సంయుక్తంగా వేదికగా నిలిచాయి.ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, పి ఏ ఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కొంపల్లి సుందర్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ బుద్ధ ప్రసాద్, మాజీ ఎంపీ డా. గోకరాజు గంగరాజు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు సీఈఓ ఆర్. మల్లిఖార్జునరావు గోపాలరావుకు ఈ గౌరవాన్ని అందజేశారు.ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు గొల్ల నారాయణరావు, వెంకటరమణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ కొంపల్లి సుందర్‌తో పాటు దేశవ్యాప్తంగా పలువురు ఫోటోగ్రాఫర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.కళను కేవలం వృత్తిగా కాకుండా అభిరుచి, అభ్యాసం, అంకితభావంతో కొనసాగిస్తే ప్రపంచం గుర్తింపు ఇస్తుందనే విషయాన్ని కొప్పుల గోపాలరావు అందుకున్న ఈ అవార్డు మరింత బలపరచింది. పల్లెటూరి వాతావరణంలో పెరిగినా, తన కెమెరా కళ్లతో ప్రపంచాన్ని కొత్త కోణంలో చూపించగలిగిన ఆయనకు లభించిన ఈ గౌరవం, ఆర్ట్ ఫోటోగ్రఫీ రంగానికి మరో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుటుంబ సభ్యులు గౌడ కులస్తులు కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గతం కంటే అధికంగా 3250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా
- ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి
- 15 రోజులకు ఒకసారి 2 దఫాలుగా యూరియా చల్లితే మెరుగైన ఫలితాలు
- యూరియా సరఫరాపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు-18:**జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా గందరగోళానికి గురి కావద్దని అన్నారు. రైతులు ప్రస్తుత అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరం భూమికి బస్తా యూరియా వేయాల్సి వస్తే ఒకేసారి వేయకుండా 15 రోజులలో 2 దఫాలుగా యూరియా చల్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రైతుల అవసరం మేరకు మాత్రమే యూరియాను అమ్మేలా చూడాలని అన్నారు. కల్లూరు, తల్లాడ ప్రాంతంలో మరింత మానిటరింగ్ అవసరమని అన్నారు. ఏ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకుంటూ లైన్లు లేకుండా సజావుగా యూరియా అమ్మాలని అన్నారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు తన పరిధిలో రైతులు ఒకేసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు చెప్పులు లైన్ లో పెడ్తున్నారు అనే పరిస్థితి ఉంటే సంబంధిత సొసైటీ అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులు నిర్దేశించిన టైంలో వచ్చి 10 నుంచి 15 నిమిషాలలో యూరియా తీసుకొని వెళ్లేలా ఉండాలని అన్నారు.

యూరియాను అధికంగా కొంటున్న, తరచుగా కొంటున్న వారిని గుర్తించాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతులకు యూరియా బ్యాగుల సరఫరాను ప్రాధాన్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా డైవర్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు యూరియా స్టాక్ వివరాలు అందరికి తెలియజేయాలని అన్నారు.

జిల్లాలో ఎక్కడైనా ఒక చోట అధిక సంఖ్యలో రైతులు యూరియా కోసం వస్తే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తీసుకుని వచ్చి పంపిణీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ రైతులు ధర్నా చేయాల్సిన అవసరం లేదని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా సేల్ పెంచాలని అన్నారు.

యూరియా అందుబాటులో ఉన్న కొంత మంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి రైతులతో ధర్నా చేయించాలని చూస్తున్నారని, అవసరం ఉన్న చోట స్టాక్ కేటాయించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- ఘనంగా ప్రారంభమైన విద్యార్థి పోరు గర్జన జీపు యాత్ర
- తొర్రూర్ మండల కేంద్రంలో జీపు జాతను ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామర కిరణ్
- తొర్రూర్ మండల కేంద్రంలో వందలాది విద్యార్థులతో భారీ ర్యాలీ
- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ప్రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్.ఎఫ్.ఐ నేతలు డిమాండ్




**సికె న్యూడ్ ప్రతినిధి తొర్రుర్:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామర కిరణ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా తొర్రూర్ మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థి పోరు గర్జన జీపు యాత్రను ఆయన జెండా ఊబి ప్రారంభించారు. అనంతరం వందలాది మంది విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న కనీసం తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని విమర్శించారు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఇక్కడున్న ప్రజాప్రతినిధులు అధికారులు విఫలమయ్యారని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్లను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు విభజన హక్కులను కాపాడడంలో తెలంగాణ రాష్ట్ర ఎంపీలు విఫలమయ్యారని అన్నారు.. పెండింగ్స్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ గత రెండు సంవత్సరాలుగా అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తునది అని తెలిపారు.. జిల్లావ్యాప్తంగా 700 కీలో మీటర్లు, 16 మండలాలో ఎస్.ఎఫ్.ఐ పోరు గర్జన యాత్రను నిర్వహించడం అభినందనియం అని అన్నారు.. ఈ పోరు గర్జన జీపు యాత్ర గుర్తించిన సమస్యలను జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు జిల్లా ఉపాధ్యక్షుడు సింహాద్రి మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్, గుండ్ల రాకేష్ కళ్యాణి ఆకాశ్,రెబెల్లి శ్రుతి, ఉదయ్,మహేష్,నవీన్ ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు సిసి కెమెరా ల ద్వారా పర్యవేక్షణ...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 24/7 సిసి కెమెరాలతో పటిష్ట నిఘా
- ఆకేరు, మున్నేరు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు- 18:**గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు, మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని, సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఇకపై వరదల గురించి, ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద, మున్నేరు కు సంబంధించి డోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి, 24/7 గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్, కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి, 24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ, ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి, అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చన్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చన్నారు. ఇప్పటికే మున్నేరు, ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం, వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు, లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు.

ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరంతరం ఆకేరు, మున్నేరు ప్రవాహం, నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ, ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని, అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు, ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి క్రీడలకు ఆహ్వానం.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**బూర్గంపాడు మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పాఠశాల క్రీడల సమావేశం సోమవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల బూర్గంపాడు నందు జరిగిన మండలస్థాయి పాఠశాల క్రీడల సన్నాహక సమావేశం లో... అండర్ 14, అండర్ 17 బాల బాలికల విభాగంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 22 న బాలికలకు, 23న బాలురకు క్రీడలను ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల బూర్గంపాడు నందు నిర్వహించడం జరుగుతుందని, మండలం లో ఎంపికచేసిన జట్లను పాల్వంచ జోనల్ స్థాయి పాఠశాలల క్రీడలకు పంపడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి ఎం. యదుసింహారాజు తెలియజేశారు... ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులైన యనమదల వేణుగోపాల్, కృష్ణ, సాగర్, జనార్దన్, రాము స్వాతి, సుకన్య పాల్గొన్నారు

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.




**గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి.**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 18,**జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల https://policeportal.tspolice.gov.in/ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు:**

- గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే.
- ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.
- నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.
- గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
- మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.
- మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.
- సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.
- మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు.
- మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.
- భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి.
- అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.
- గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.
- మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.
- అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# రేవంత్ రెడ్డికి బీసీలంటే చిన్నచూపు బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు




**సి కె న్యూస్ ప్రతినిధి:**సీట్ల కోసం, ఓట్ల కోసం దేవుళ్ల మీద ఒట్టు పెడుతూ అమలు కానీ హామీలను ఇచ్చింది. గోదావరి పరీవాహక ప్రాంతంలోని సాగునీరు లేదు. రైతులు పోసుకున్న నార్లు ముదిరిపోతున్నాయి. రైతులకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చి, ఇప్పుడు కొలతలు, నిబంధనల ప్రకారం అంటూ లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు రాజీవ్ యువ వికాసం పేరిట ఆర్భాటం చేసిన ప్రభుత్వం లక్షలాది దరఖాస్తులను స్వీకరించి ఇంత వరకు ఒక్కరికీ లబ్ధి చేకూర్చలేదు. రేవంత్ రెడ్డికి బీసీలంటే చిన్నచూపు ఉన్నది. ఆయనకు బీసీలపై ఉన్నది కపటప్రేమే. రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే బీసీ రిజర్వేషన్లు, ఇతర పథకాలంటూ ఆ పార్టీ డ్రామాలు ఆడుతున్నది. కామారెడ్డి డిక్లరేషన్ ఏమైందో చెప్పాలి గిరిబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



**సీకే న్యూస్,తిరుమలాయపాలెం న్యూస్.**తిరుమలయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. కాకరవాయి గ్రామంలో గౌడ కులస్తులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం జెండా ఎగురవేసి సర్దార్ పాపన్న గౌడ్ కు జై అంటూ నినాదాలు చేస్తూ బాణాసంచా కాల్చారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షుడు సురిగి రాములు మాట్లాడుతూ..బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం చైర్మన్ అండెం నాగేష్, గౌడ సంఘం వైస్ చైర్మన్ సురిగి శ్రీకాంత్, సురిగి ఎల్లయ్య పెద్ద గౌడ్ , సురిగి పెదరాములు, సురిగి సైదులు, కొత్త సైదులు, పుల్లెంల సోమయ్య, సురిగి సతీష్, సురిగి శ్రీకాంత్, సురిగి మధు, సురిగి లింగయ్య, అండెం నాగేష్, అండెం సైదులు, లింగాల నాగరాజు, గంధసిరి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీను, చెవగాని సుధాకర్,అండెం ఎల్లయ్య, కొత్త చంద్రయ్య, సురిగి ఆంజనేయులు, గుణగంటి నవీన్, గుణగంటి నరేష్, సురిగి వీరయ్య,సురిగి సతీష్, పుల్లెంల శ్రీను, కొత్త ఉమేష్, కొత్త మహేష్, కొత్త నరసింహ గౌడ్, సురిగి గణేష్,అండెం లింగయ్య, మొరిగాలా నవీన్, గుణగంటి నాగయ్య తదితరులు పాల్గొన్నారుద

# గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గా దారా రమేష్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్ట్ 18,**ప్రతీ ఏడాది కొత్తగూడెం పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీని నియామకం జరిగింది. స్థానిక భజన మందిర్ సమీపంలో ఉన్న వివేకానంద హైస్కూల్ లో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా లక్ష్మన్ ప్రధాన కార్యదర్శిగా దార రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ఈ ఏడాది కూడా భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా చేస్తామని చెప్పారు.. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, మాజి జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రైల్వే సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండు రంగా చార్యులు, సీనియర్ న్యాయవాది పలివెల సాంబశివరావు, జై బీమ్ రావుభారత్ పార్టీ అధ్యక్షులు ఎర్ర కామేష్, విశ్వ హిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు వందనపు శ్రీధర్, శర్మ,గుమలాపురం సత్యనారాయణ,ఎం. విజయలక్ష్మి, సుజాత, యాకయ్య,భజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు మెరుగు చంటి తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే కోరం పర్యేటన





- పలు అభివృద్ధి పనులకు మంత్రి,ఎమ్మెల్యే శంకుస్థాపన
- ఇచ్చిన మాట నిరవేరస్తూ,మెడికుంట బ్రిడ్జ్ నిర్మాణానికి శ్రీకారం.
- 11.06 కోట్ల వ్యయంతో ఇల్లందు టౌన్,మండల పరిధిలో అభివృద్ధికి నాంది.

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్) ఆగస్టు 18, ఇల్లందు నియోజకవర్గం పర్యేటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య టేకులపల్లి మండలం లో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి, ఇల్లందు మండలం లో గల మామిడి గుండాల గ్రామ పంచాయితి మెడికుంట మసివాగు గ్రామాల మధ్య గల బ్రిడ్జ్ కు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు శంకుస్థాపన చేసి, ఇల్లందు మున్సిపాలిటి పరిధిలో గల జె కె కాలని నందు మినిస్టేడియం నిర్మాణ పనులకు శ్రీ కారం చుట్టి, సుభాష్ నగర్ గ్రామ పంచాయితి కరెంట్ ఆఫీస్ నుండి లలితాపురం గ్రామం వరకు రోడ్డు విస్తరణ,సెంటర్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం అన్నారు . ఇల్లందు లో రోడ్డు విస్తరణ,మిని స్టేడియం,బ్రిడ్జ్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు .

ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు , ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,మున్సిపాలిటి చైర్మెన్లు దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,యదలపల్లి అనసూర్య,టౌన్,మండల అధ్యక్షులు దొడ్డా డానియల్,పులి సైదులు,నాయకులు పూనెం సురేందర్,కాకటి భార్గవ్,చెన్నూరి క్రిష్ణ,చెన్నూరి శ్రీను,కిన్నెర నర్సయ్య,సొసైటి అధ్యక్షులు మెట్ల క్రిష్ణ,మూతి క్రిష్ణ,ఎట్టి హరిక్రిష్ణ,అరెం కిరణ్,దండుగుల శీవ,మాడుగుల సాంబమూర్తి,గందె సదానందం,చిల్లా శ్రీను,బోళ్ళ సూర్యం,ఈసం లక్ష్మణ్,పాయం క్రిష్ణ ప్రసాద్,కునుసోత్ రాము, ఎస్ కే జానీ, ఏం డి జాఫర్,బానోత్ శారద,కల్తి పద్మ,పాయం స్వాతి,మోకాళ్ళ వెంకటమ్మ,పత్తి స్వప్న,గోచికోండ శ్రీదేవి తదితరులు పాల్గోన్నారు

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ 80వ వర్ధంతి కార్యక్రమం



గుంతకల్లు, ఆగస్టు 18, సి కే న్యూస్ గుత్తి పట్టంలోని ప్రభుత్వ పెన్షన ర్ల భవనము లో అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 80వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ మనము కూడా దేశ నాయకులు అడుగు జాడలలో నడవాలి.సివిల్స్ పరీక్ష లో దేశ వ్యాప్తంగా నాల్గవ స్థానము పొంది ,బ్రిటిష్ రాజ్యంలో కలెక్టర్ పదవి దక్కినప్పటికి ఆ పదవికి రాజీనామా చేసి భారత జాతి స్వాతంత్ర్య ము కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.ఆయన మరణం గురించి ఇప్పటి సమగ్ర సమాచారం లేదు అని అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్రెటరీ రామ్ మోహన్,ఫక్రుద్దీన్, షైక్షా వలి,నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, హస్సన్ అహమ్మద్, నారాయణ శెట్టి,శామ్యూల్, దేవదాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ ధర్నా



గుంతకల్లు, ఆగస్టు 18, సి కే న్యూస్:గుత్తి పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు సి రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమిల గిరి, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్న డిగ్రీ విద్యార్థులకు ఇంకా అడ్మిషన్లు ప్రారంభం కాలేదు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరడం జరిగింది. అదేవిధంగా గత రెండు వారాల నుంచి వర్షాలు కురుస్తూనే ఉన్నాయి సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించి అనారోగ్యం పాలు కాకుండా చూడాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా 77 వ జీవోను రద్దు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న జీవో పైన విద్యాశాఖ మంత్రి మాట్లాడ్డటం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్. చరణ్, థామస్, జగన్, ఓం సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేకాతి గ్రామంలో పర్యటించిన న్యాయవాది శివరామ కృష్ణ



మడకశిర, సి కే న్యూస్) గుడిబండ మండలంలోని కేకాతి గ్రామంలో సోమవారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు హైకోర్టు న్యాయవాది శివరామ కృష్ణ పర్యటించారు. విష జ్వరాలతో బాధపడుతున్న వారిని కలిసి పరామర్శించారు. విష జ్వరాలపై అధికారులతో మాట్లాడిన నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారంటే అణగారిన వర్గాలు ఉన్న వారిపై వివక్షత చూపడమే నని ఆయన తెలిపారు. ఓ వైద్యుడు తోపాటు ఏఎన్ంలను గ్రామంలో నియమించి జ్వరాలు తగ్గుముఖం పట్టడానికి చర్యలు తీసుకోవాల్సింది పోయి కేవలం ఆశావర్కర్ల పై భారం మోపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రిజర్వుడు నియోజకవర్గం ఉన్నప్పటికీ ప్రజలకు మంచి చేయడంలో పాలకులు విఫలం అయ్యారని తెలిపారు. తగిన మౌళిక సదుపాయాలు వైద్య సహకారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక ప్రతినిధులు రవికుమార్, నాగార్జున, సురేష్, కొంకల హనమేష్, శివరాజ్, నందిష్, శివకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్ వార్డెన్లను నియమించాలి



గుంతకల్లు, ఆగస్టు 18, సి కే న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా లో ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలకు సంబంధించి వార్డెన్ లను నియమించాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్ కోరారు. సోమవారం గుత్తి తహసిల్దార్ పుణ్యవతి కు వినతి పత్రం అందజేశారు. ఇన్చార్జి లు ఎక్కువగా ఉండడంతో విధ్యార్థులకు తగిన విధ్య భోజనం అందే పరిస్థితి లేదన్నారు. ఫేస్ ఐడీ లేకుండా భోజనం అందించాలని విధ్యార్థుల భవిష్యత్తు ను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం



### కూటమి మోసాలు ప్రజలకు వివరించండి

### మాజీమంత్రి ఉషశ్రీ చరణ్

గోరంట్ల, సి కే న్యూస్:వైసీపీహయాంలోనేఅన్నివర్గాలకు ,పార్టీలకతీతంగా ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు, గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామ పంచాయతీ లో మాజీమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అరాకొరగా సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజలను మభ్యపెడు తున్నారన్నారు, ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు ప్రతి నెల 1500 చొప్పున అందజేస్తామని ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందజేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో ప్రజలకు చేసిందేమీ లేదని ఆమె దుయ్యబట్టారు,గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల మత పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశారని ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియపరచాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పగడాల వెంకటేష్, టౌన్ కన్వీనర్ మేదర శంకర, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సర్పంచ్ లక్ష్మీదేవి గంగాధర్, ఎంపిటిసి తిప్పమ్మ శ్రీరాములు, సీనియర్ నాయకుడు వెంకట శివారెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, రఘురామిరెడ్డి, పద్మనాభరెడ్డి, రామలింగారెడ్డి, సత్యనారాయణ రెడ్డి శ్రీనివాసులు, మాజీ డీలర్ వెంకటరెడ్డి, మాజీ కన్వీనర్ ఫక్రోద్దీన్, మల్లాపల్లో బాబావలీ,బూదిలి శ్రీనివాసరెడ్డి ,ఎంపీటీసీలు నాగేనాయక్, లక్ష్మీనారాయణ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నార్సింపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## పోస్టల్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

హిందూపురం, సి కే న్యూస్: విద్యార్థులకు తపాలా శాఖ సేవలపై అవగాహన కల్పించడానికి పోస్టల్ శాఖ అనేక రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తుందని హిందూపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. 2025-26 కు సంబంధించి దీన్ దయాళ్ స్పర్శ యోజన స్కాలర్ షిప్ రూ. 6 వేలు పొందవచ్చు అన్నారు. ప్రస్తుతం 6 నుంచి 9 వతరగతి వరకు చదివే విద్యార్థులు అర్హులు కాగా గడిచిన విద్యాసంవత్సరం లో 60 శాతం ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ఫిలాటేలీ డిపాజిట్ అకౌంట్ రూ.200 హిందూపురం లేదా ధర్మవరం తపాళ కార్యాలయం లో తెరిచి సూపరింటెండెంట్ హిందూపురం పేరిట స్పీడ్ పోస్ట్ ద్వారా పంపాల్సి ఉంటుంది అని తెలిపారు. సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తు కు గడువు ఉంటుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీ నియామకం

- జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ లో 70 మందితో కొలువుదిరిన జంబో నూతన కమిటీ నియామకం



సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్లో సోమవారంనూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు అందరూ గడిపై సునీల్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భం గడిపే సునీల్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ డివిజన్ అభివృద్ధి కొరకు పాటుపడుతు ప్రజలను సమైక్య పరుస్తు, ప్రజా అభివృద్ధి కొరకు ప్రభుత్వ పథకాలను, ప్రజలకు అందే విధంగా ఉన్నత అధికారులను కలిసి వారి దృష్టికి తీసుకువెల్లి అందరికీ సమన్యాయం కలిగెలా అందరికోసం ఆహర్నిషలు కృషి చేస్తూ అందరికీ అందుబాట్లో ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు అనంతరం కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ కార్యవర్గ సభ్యులు

ఉపాధ్యక్షులు : జడల బాలక్రిష్ణ

ఉపాధ్యక్షులు గోపి రాజేష్, ఉపాధ్యక్షులు, గున్నీ నవీన్,ఈ రెళ్ళి రాజెందరి, సహాయ కార్యదర్శి.సంగసాకఆంజనేయులు,కోషాధికారి న్యాలపల్లి, మహిదరి. ప్రచార కార్యదర్శి సాయిపోగు నిఖిల్ ప్రచార కన్వీనర్. బొట్ల అరుణ్. కార్యవర్గం, బోడగల్ల మహేష్.

పెద్దింటి జోసఫ్, తదితరలు

రాము, న్యాల పల్లి నరిందర్, గంధమాలయాదగిరి, మంద ఆనంద్, మాదుగుల నిజయ్, పెర్క కనకమ్మ, బాల నరసింహ, యాదగిరి, తధితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టేకులపల్లిలో రిమ్స్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ ప్రారంభం

- హాస్పిటల్ ప్రారంభించిన తళ్ళూరి ట్రస్ట్ చైర్మన్ తాలూరి పంచాక్షరయ్య, డాక్టర్ నాగరాజు



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్), ఆగస్టు 18,టేకులపల్లి మండలం గోలియతండ గ్రామ పంచాయతీ పోలిస్ స్టేషన్ ఎదురుగా రిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను సోమవారం తళ్ళూరి ట్రస్ట్ చైర్మన్ పంచాక్షరయ్య, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రవిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులతో ఏజేన్సీ ప్రాంతంలో రిమ్స్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గిరిజన ప్రాంతంలోని ప్రజలు ఇక్కడ 24గంటల సేవలను ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిమ్స్ హాస్పిటల్లో జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, చిన్నపిల్లలు వైద్యులు, ప్రసూతి వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవాలు అందించానున్నారని తెలిపారు. టేకులపల్లి మండలాల్లోని ప్రజలందరూ రిమ్స్ హాస్పటల్ సదుపాయాలను చదివినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ నరేష్, మౌనిక, శంషాద్ బేగం, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు వినోద్ రైనా, మౌలానా, టేకులపల్లి గ్రామస్తులు బాలాజీ ధారవత్, పూల్సింగ్, రవి, నాగేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్

బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్


గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామి

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 18 పల్లెర్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు లక్ష్మయ్య స్వామి మాట్లాడుతూ దాదాపు 350 ఏండ్ల కిత్రమే కుల మత జాతివర్గ విభేదాలు లేని సమాజం కోసం కృషి చేసిన బహుజన పోరాట యోధుడు గొప్ప సామాజిక విప్లవకారుడు గోల్కొండ కోటపై జెండా ఎగురావేసిన చక్రవర్తి సర్వాయి పాపన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి గౌడ్,మెంబర్లు నోముల కిష్టయ్య, గౌడ్ లోడి నాగరాజు గౌడ్, పెద్దగాని వెంకన్న గౌడ్, నోముల శేఖర్ గౌడ్, లోడి వెంకన్న గౌడ్, నోముల దేవయ్య గౌడ్, తండ మచ్చగిరి గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డాంగే విడుదల కోసం నికితా కౌంట్‌డౌన్ ఆనందం!



# రొమాంటిక్ లవ్ స్టోరీ కోరుతున్న రష్మిక..!



పుష్ప, యానిమల్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్ హీరోయిన్ గా నిలిచిన ముద్దుగుమ్మ రష్మిక మందన్న. నేషనల్ క్రష్ ఇమేజ్ తో దూసుకు పోతున్న రష్మిక మందన్న ఇటీవల జపాన్ లో జరుగుతున్న క్రంచీరోల్ అనిమే అవార్డ్స్ 2024 కి హాజరు అయిన విషయం తెల్సిందే. తాజాగా ఒక ఇంటర్వ్యూలో రష్మిక మందన్న తన ఫ్యూచర్ ప్లాన్స్ తో పాటు తన ప్రస్తుత సినిమాల గురించి చెప్పుకొచ్చింది. ఇండస్ట్రీ లో మంచి సినిమాలు చేయాలని, ప్రతి సారి సినిమాలో మెయిన్ లీడ్ దక్కాలంటే సాధ్యం కాదు. కనుక కొన్ని సార్లు కమర్షియల్ పాత్రలు చేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది.

సోషల్ మెసేజ్ ఇచ్చే సినిమాలను చేయాలని కోరుకుంటున్నట్లుగా పేర్కొంది. ఇంకా రష్మిక మందన్న మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో నేను చేసిన అన్ని సినిమాలు కూడా యాక్షన్ డ్రామా సినిమాలే. కానీ నేను మాత్రం ముందు ముందు అయినా రొమాంటిక్ లవ్ స్టోరీ సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నాను.

ఈ మధ్య కాలంలో రొమాంటిక్ లవ్ స్టోరీ సినిమాలు చాలా తక్కువ అయ్యాయి. ఫిల్మ్ మేకర్స్ అంతా కూడా యాక్షన్ ఎంటర్ టైన్‌మెంట్స్ పై పడుతున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో హిట్ కొట్టాలి అంటే యాక్షన్ చేయాల్సిందే అని దర్శకులు భావిస్తున్నారు.

మరి రష్మిక మందన్న కోసం ఎవరైనా రొమాంటిక్ లవ్ స్టోరీని రెడీ చేస్తారేమో చూడాలి. ఆకట్టుకునే కథ మరియు కథనంతో మాంచి రొమాంటిక్ లవ్ స్టోరీని తెరకెక్కిస్తే కచ్చితంగా భారీ విజయాలను సొంతం చేసుకుంటాయి. కానీ ఫిల్మ్ మేకర్స్ మాత్రం ఆ దిశగా అడుగులు వేయడం లేదు. రష్మిక కోసం అయినా రొమాంటిక్ లవ్ స్టోరీని రెడీ చేస్తే బాగుంటుందనే అభిప్రాయంను ఆమె అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.

## ఆశు రెడ్డికి యానిమల్ ఫ్యాషన్ ఫీవర్ కలకలం రేపింది



# రెజీనా స్టైలిష్ లుక్ కుర్రాళ్లలో కాక పుట్టించేలా!

చెన్నై సోయగం రెజీనా సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కొంగొత్తగా కుర్రాళ్లని ఆకర్షిస్తుంటుంది. ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన మార్క్ తప్పనిసరని ప్రూవ్ చేసిన సంద ర్భాలెన్నో. తమిళ సోయగాల్లో తానో స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. బేసిక్ గా కోలీవుడ్ భామలు గ్లామర్ షోకి కొన్ని పరిమితలంటూ మెయింటెన్ చేస్తుంటారు. కానీ రెజీనా మాత్రం ఆ విషయంలో బాలీవుడ్ భామలకే ధీటుగా నిలుస్తుంది. ఆరంభంలో మడికట్టి కూర్చున్నా! కాలక్రమంలో ట్రెండ్ ని ఫాలో అవుతూ డిజైనర్ దుస్తుల్లో ట్రెండ్ నే సృష్టించే స్థాయికి ఎదిగింది. చేతిలో సక్సెస్ లున్నా లేకపోయినా ఇప్పటికీ మార్కెట్ లో బ్రాండ్ గా కొనసాగుతుందంటే?ఆ క్వాలిటీ కూడా ఓ కారణంగా చెప్పొచ్చు. తాజాగా మరో ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా బ్లూ అండ్ వైట్ కాంబినేషన్ లో అమ్మడి స్టైలిష్ లుక్ ఇంట్రెస్టింగ్. అమ్మడు టాప్ టూ బాటమ్ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ మరింత స్టైలిష్ గా తీర్చిదిద్దాయి. హైహీల్స్ ని తలపించేలా షూస్ ధరించింది. నడి నెత్తిన స్పాట్ లైట్..బ్యాక్ గ్రౌండ్ బ్యూటీ ప్రతిది రెజీనా బ్యూటీని ఫోకస్ చేస్తున్నాయి. వివిధ



భంగిమల్లో కెమెరాకి ఫోజులు నెట్టింట వైరల్ గా మారాయి. %-%వాట్ ఈజ్ యుర్ టైప్%-% అంటూ ఫోటోని ఉద్దేశించి ఓ క్యాప్షన్ కూడా పోస్ట్ చేసింది. దీంతో కామెంట్ బాక్సుల్లో నెటి జనుల పోస్టులు అంతే ఇంట్రెస్టింగ్ గా కనిపిస్తున్నాయి. లుక్స్ గార్జియస్...సో బ్యూటీఫుల్ అంటూ అమ్మడి అందాన్ని పొగడ్తలతో రెట్టింపు చేసేస్తున్నారు. ఇక రెజీనా సినిమాల సంగతి చూస్తే జయాపజయాలతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా విజయం కనిపించదు. కానీ 2024 లో మాత్రం ఫుల్ బిజీగా ఉంది. గత రెండు సంవత్సరాలకంటే ఎక్కువ సినిమాలే కమిట్ అయింది. అవన్నీ ఆన్ సెట్స్ లో ఉన్నాయి.